

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

19 సోమవారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## బుర్రి సైదిరెడ్డి పెద్దకర్మలో పాల్గొన్న బుసిరెడ్డి



**తిరుమలగిరి సాగర్ – అక్టోబర్ 18(సత్య నిష్ఠ):** తిరుమలగిరి సాగర్ మండలం,రంగుండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పాశంవారిగూడెం గ్రామ వాస్తవ్యులు అయినటువంటి కీ.శే బుర్రి సైదిరెడ్డి గారి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న తదనంతరం వారి కుమారులు అయినటువ ంటి బుర్రి భూపాల్ రెడ్డి మరియు బుర్రి జానారెడ్డి గార్లను పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న వీరితో పాటు ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పీ.టీ.సి నందికొండ రాజేశ్వరి,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ రెడ్డి,తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి,నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ బి.ఆర్.యస్ కంటెస్టెడ్ కౌన్సిలర్ చంద్రమౌళి నాయక్,చింతలపాలెం మాజీ వైస్ సర్పంచ్ బైరు సైదారావు, మధుసూదన్ రెడ్డి, పాశం నాగార్జున రెడ్డి,ఎర్రెడ్ల శశిధర్ రెడ్డి, కోడుమూరు వెంకటరెడ్డి, కొప్పు సోమయ్య,గజ్జల నాగార్జున రెడ్డి,అనుముల కోటేష్,వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షులు గడ్డం సజ్జన్ మరియు పాశంవారిగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ సంత అభివృద్ధిలో మార్క్ చూపిస్తున్న చైర్మన్

- **నేడు కల, కల, దళారులకు అడ్డుకట్ట**
- **మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరపమా సుధీర్**



**కోదాడ – అక్టోబర్ 18 (సత్యన్నిష్ట)** కోదాడ పట్టణంలో ఉన్న సంత అభివృద్ధిపై తనదైన శైలిలో ప్రత్యేక కార్యాచరణతో ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా తన వంతుగా సంత అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ చెక్ పోస్ట్ వద్దకు స్వయంగా వెళ్లి రికార్డుల పరిశీలన చేస్తు చైర్మన్ తిరుపతమ్మ. తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వ హించాలని, సంత లో ఎక్కడ అవినీతి లేకుండా చేసిన నీతి నిజాయితీగా పని చేయాలనే ఉద్దేశంతో కష్ట పడ్డ కార్యకర్త లను గుర్తించి నిజమైన పార్టీ కార్యకర్తకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా చదువు కున్న మహిళకు అవకాశం ఇవ్వాలని ఉద్దేశంతో స్థానిక శాసన సభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు, వారు ఆశించే నిర్ణయాలకు అనుగుణంగా, కరుడు గట్టిన విధేయుడు గా మనం అధికారంలో లేనప్పుడు గతంలో కష్ట కాలంలో ఉన్నప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా ను మరియు నడిగూడెం మండలం లో మన నాయకత్వాన్ని ముందుండి నడిపించిన వేపూరి తిరుపతమ్మ సుధీరులకు కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు. అప్పటి నుండి తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వ హించాలని సంకల్పంతో సంత అభివృద్ధి కోసం ఎన్ని ఇబ్బంందు లు ఉన్నా సరే ముందు సంతలో ఉన్న లోటు పాట్లను తెలుసు కొని రైతులకు, వ్యాపారస్తులకు అందుబాటు లో ఉంటూ వారికి ఎలాంటి ఇబ్బంందులు కలగ కుండా తన వంతుగా సంత అభివృద్ధిని చేసు కుంటూ ముందుకు వెళ్తున్నారు. చైర్మన్ తిరుప తమ్మ సుధీర్. గత 10 సంవత్స రాలుగా ముందు పదవి లోకి రానప్పుడు దళారులు పిసి వసూలు అంటూ వ్యాపారస్తు లను రైతుల దగ్గర బెదిరింపు లు చేసి డబ్బులు వసూలు చేసేవారని అపవాదు ఉండేది. సంత అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేసి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉండే అనే లెక్క ఉన్న సంతను నేడు తాగు నీటికి ఇబ్బంందు లేకుండా పరి శుభ్రంగా ఉంచుతూ దందాలు లేకుండా బెదిరింపులు లేకుండా పిసి వసూలు లేకుండా చేసి నేరుగా రైతులకు వ్యాపారస్తులు సంతకు వచ్చి కొనుగోలు అమ్మకాలు చేసే విధంగా వ్యాపారస్తులు రైతులను అడిగి వారికి ఎలాంటి ఇబ్బంందులు కలగ కుండా స్వయంగా వారితోనే పాలకవర్గ సభ్యులతో చర్చించి మంచి నిర్ణయాలు తీసు కుంటున్నారు. రహదారులకు చెస్ కట్టుకునే విషయం లో కఠినమైన నిర్ణయాలు తీసు కుంటూ రైతులతో వ్యాపారస్తు లతో శభాష్ అనిపించుకుంటు వున్నారు. నియోజక వర్గంలో ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారస్తుల వాహనాలు కట్టే చేస్ విషయంలో ఎలాంటి అవక తవకలు జరగ కుండా స్వయంగా రాత్రి పగలు చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీ చేస్తూ సంత ఆదాయానికి గండి పడకుండా తన అభివృద్ధి మార్క్ చూపిస్తూ సాదాసీదాగా ఉంటూ ఎలాంటి ఆర్భాటాలు చేయకుండా సంత ఆదాయం పెంచడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. మహిళా చైర్మన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ పాలకవర్గ సభ్యులు సంబంధిత సిబ్బందితో సహకారంతో అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తు ఉన్నము అంటే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అమ్మ ఆలోచన విధానాలు ఆశీర్వాదమే అన్నారు.

# రేఖపల్లి వైన్‌షాప్‌లో ఎమ్మార్పీకి మించి మద్యం విక్రయాలు

- **అమాయక గిరిజనుల జేబులకు చిల్లు**
- **పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**
- **రెక్కాడితే గానీ డొక్కాడని పేదలపై అదనపు ధరల భారం**




**విఆర్ పురం-సత్య నిష్ఠ :** పోలవరం జిల్లా రేఖపల్లి: ఏజెన్సీ ప్రాంతంలోని రేఖపల్లి వైన్‌షాప్‌లో మద్యం ఎమ్మార్పీ గరిష్ఠ చిల్లర ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలోనూ అధిక ధరలకు మద్యం విక్రయించారని, ఎమ్మార్పీ ధరలు అమల్లోకి వచ్చిన తర్వాత కూడా అదనపు వసూళ్లు కొనసాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేద గిరిజనులు మద్యం కొనుగోలు చేసే సమయంలో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు చెల్లించాల్సి వస్తోందని, ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు దృష్టి సారించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో అమాయ క గిరిజనుల నుంచి అదనపు వసూళ్లు జరుగుతు న్నాయనే ఆరోపణలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి రేఖపల్లి వైన్‌షాప్‌లో మద్యం ధరలపై తనిఖీలు నిర్వహించాలని, ఎమ్మార్పీకి మించి విక్రయాలు జరుగుతున్నాయో లేదో విచారించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బహిరంగ చర్చకు రావాలి

- **ఎదుగుదలను చూసి ఓర్వలేకపోతున్నారు**
- **జగన్నాథం గంగయ్య**




**ఎల్బీనగర్, అక్టోబర్ 18 (సత్యనిష్ఠ):** నా ఎదుగుదలను చూసి ఓర్వలేక నాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్నాథంగంగయ్య అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ లోని ఎరుకల నాంచారమ్మ 2 బీహెచ్‌కే ఇళ్లలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, కొంతమంది గిట్టని వారు తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని తనపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని గంగయ్య అన్నారు. నిజమైన లబ్ధిదారులకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చాయని, అక్కడ ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని, మధు యాష్కీ గౌడ్ సహకారంతో మెరుగైన సౌకర్యాలు అందించే విధంగా కృషి చేస్తున్నానని అన్నారు.తాను బహిరంగంగా చర్చకు వస్తానని, తనపై ఆరోపణలు చేసేవారు బహిరంగ చర్చకు రావాలని గంగయ్య సవాల్ విసిరారు.

## రౌత్ కళ్యాణ్‌కు బీజేపీ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి నియామకం

- కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా నాయకుల అభినందనలు



కోదాడ - అక్టోబర్ 18 (సత్యనిష్ఠ) భారతీయ జనతా పార్టీ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా రౌత్ కళ్యాణ్ నియమితులైన సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభి నందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్, బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యురాలు బండారు కవిత రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, రౌత్ కళ్యాణ్‌కు శుభా కాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, యువతను రాజకీయాల్లో చైతన్య వంతులను చేయడానికి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతను సంఘటితం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ఈ బాధ్యత తనకు అప్పగించడంలో సహకరించిన సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి, కోదాడ పార్టీ రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి నాయకులు, నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ కు రౌత్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నాయకత్వంలో యువ మోర్చా మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు.

## శ్రీకనకదుర్గ ఆలయం వద్ద అన్నదానం



విఆర్ పురం-సత్యనిష్ఠ : పోలవరం జిల్లా చిన్నమట్టపల్లి గ్రామంలో శ్రీకనకదుర్గ ఆలయం కమిటీ సభ్యులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు సంస్కృతి సప్రదాయాలకు ఆడపడుచుల ప్రకృతి ప్రతికంగా నిలిచిన సద్దుల బతుకమ్మ పండుగ సందర్బంగా మండల ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు బతకమ్మలో వీరబూసే రంగురంగుల పూల మాదిరిగా ప్రతీ ఇంటా ఆనందాలు ప్రతీ కుటంబంలో సుఖ సంతోషాలు ఆయురా రోగ్యాలు అష్టైశ్వర్యాలు వేల్లి విరియాలని మహిళలు మనస్ఫూర్తిగా కోరారు మహిళలు తిరోక పూలతో బతకమ్మలు పేర్చి ఆటలు పాటలు పడి బతకమ్మలను చెరువులో వదిలేశారు ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు కారం నర్సిమారావు కారం రాముడు పండా వెంకటేష్ కారం రమేష్ మహేష్ సోడే వీర్రాజు జారే ప్రకాష్ పండా గోపయ్య సోడే రవి రేవు లోకేష్ కారం రామారావు పండా ధోని గొంది ప్రేమ్ కుమార్ సున్నం జయమ్మ కారం శాంత రేవు లక్ష్మి కారం బయమ్మ పండా రాములమ్మ సోడే కనకలక్ష్మి జారే సుబ్బమ్మ గొంది అరుణ మల్లేశ్వరి జారే చినమ్మ తదితరులు పాల్గొన్నారు

# సద్దుల బతుకమ్మ ఆడిన ముసి ఒడ్డు సింగారం మహిళలు

**పాలక వీడు-అక్టోబర్ 18 (సత్య నిష్ఠ):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ చివరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలను సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం ముసి ఒడ్డున సింగారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు,



ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందించడం లో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని, మహిళలందరూ ఐకమత్యంతో ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ంలో జాజుల మాధవి నళిని అనిత విజయలక్ష్మి లావణ్య ఉపేంద్ర కల్పన మమత వర్షిని ప్రమీల ఉమా పాల్గొన్నారు.

## ఔరవాణి గ్రామంలో అంబేద్కర్ భవనం ముందు ప్రతిజ్ఞ



**నార్కెట్‌పల్లి, అక్టోబర్ 18( సత్య నిష్ఠ):** నార్కెట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామం కొత్త ఎస్సీ కాలనీలోని అంబే ద్కర్ భవనం ముందు గ్రామస్తులు శనివారం ప్రతిజ్ఞ చేశారు. జక్కని పరమేష్ సర్పంచ్ ప్రతిరోజూ కొంతమ ందికి మద్యం తాగించిమాయమాటలు చెప్పి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నా రని, అందుకోసం అంబేద్కర్ కాలనీ నివాసులందరూ ఒక కమిటీ ఏర్పాటు చేసి ముప్పిడి మారయ్యకు బాధ్యతలు అప్పగించారని తెలిపారు. నేటి నుండి అంబేద్కర్ కాలనీ బాధ్యతలు మారయ్య చేపట్టడం జరిగిందన్నారు. ముప్పిడి మారయ్య మాట్లాడుతూ సర్పంచ్ గారికి అంబేద్కర్ కాలనీని ఆక్రమించే అవసరం ఉంటే నా దగ్గరికి రండి, మీకు నేనే అప్పగిస్తాను. లేదంటే ఏ ప్రయత్నం చేయకండి ప్లీజ్. సర్పంచ్ పరమేష్ గారు, ఇంతకు ముందు టీఆర్ఎస్ హయాంలో గ్రామ రైతులు, సర్పంచ్ ఆక్రమించే ప్రయత్నం చేశారు. అలాగే మీరు కూడా చేయకండి ప్లీజ్” అని అన్నారు.



**బతుకమ్మ ఎత్తుకున్న ముస్లిం చిన్నారి**

సత్యనిష్ట-ఫోటో గౌస్

## రాక్ హిల్స్ కాలనీలో ఘనంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**నల్లగొండ, అక్టోబర్ 18 (సత్య నిష్ఠ):** నల్లగొండ నగరం 32వ డివిజన్ రాక్ హిల్స్ కాలనీలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. పంచామృతాలతో, పసుపు, కుంకుమ, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. పూలమాలలతో అమ్మవారిని అలంకరించి ధూప, దీప, నైవేద్యాలతో పూజించారు. అర్చకులు కంచర్ల దంపతులకు అమ్మవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి వేదాశీర్వచనం చేశారు. అనంతరం వారు దాతగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరినీ తమ కరుణాకటాక్ష వీక్షణాలతో కరుణించాలని ప్రార్థించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సింగం రామ్మోహన్, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు దీపికా ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్లు గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, రావుల శ్రీనివాసరెడ్డి, మిర్యాల యాదగిరి, పెరిక కరణ్ జయరాజ్, అనిల్ నాయక్, గాదె వివేక్ రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, కత్తుల కాశీరాములు, రవీంద్ర చారి, బాచుపల్లి కోటేశ్వర్ రావు, విమలమ్మ, ఝాన్సీ తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో కలిసి పాల్గొన్నారు.